**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**






శనివారం 29-11-2025 | పేజీలు : 7




4లో

## ఆకస్మిక తనిఖీ

: ఎస్ పి రాజేష్ చంద్ర

* ఎన్నికల శాంతి భద్రతల కోసం కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణ
* తొలి విడత నామినేషన్ల సందర్భంగా ఎస్పీ పర్యవేక్షణ
* ఎన్నికల్లో చట్టవిరుద్ధమైన చర్యలు చేపడితే కఠిన చర్యలు

# బీసీల హక్కులకే జాగృతి జనం బాట

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు రైల్ రోకో
- బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

6లో





5లో

## వరి కొనుగోలు కేంద్రాలు, ఎరువుల దుకాణాలపై తనిఖీలు






## ఎ.ఆర్ / సివిల్ పోలీసు సిబ్బందికి ఉలెన్ బ్లాంకెట్స్ లు , టి షర్ట్స్ లు ప్రధానం చేసిన పోలీసు కమిషనర్

నిజామాబాద్ రూరల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : చలికాలంలో విధుల నిర్వహణ కష్టమవుతున్నదన్న ముందు జాగ్రత్తలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాదులోనీ ఎ.ఆర్ /సివిల్ పోలీస్ సిబ్బందికి ఉలెన్ బ్లాంకెట్స్ మరియు టీ షర్ట్స్ లు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ ఉలెన్ బ్లాంకెట్స్ లు సద్వినియోగం చేసుకోవాలని , విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు డి. సి. పి (ఎ. ఆర్) శ్రీ రామ్ చందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాస్ (అడ్మిన్) , శ్రీ తిరుపతి (వెల్ఫేర్) తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలో ఇద్దరూ డిబార్

నిజాంబాద్ రూరల్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ సీ బీ సీ ఎస్ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. ఎనిమిదవ రోజు శుక్రవారం జరిగిన పరీక్షలకు 2199 మంది విద్యార్థులు ఉండగా 2037 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 161 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 4775 మంది విద్యార్థులు ఉండగా 4544 మంది విద్యార్థులు హాజరు కాగా 230 మంది విద్యార్థులుగైరాజరయ్యారు. గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఇద్దరూ డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

## నామినేషన్లకు నేడే తుది గడువు
## కులధృవీకరణ పత్రాల కోసం తంటలు

*** మీసేవ సర్వర్లు డౌన్**

బోధన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సమర్పణకు నేడే తుది గడువు కావడంతో మొదటివిడత ఎన్నికల అభ్యర్థుల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా కులధృవీకరణ పత్రాలను పొందడానికి అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే అభ్యర్థులు, వారి ప్రతినిధులు మీసేవ కేంద్రాల వద్ద క్యూలు కడుతూ కనిపించారు. అయితే సర్వర్లు మొరాయించడంతో పత్రాల జారీ గణనీయంగా ఆలస్యమవుతోంది. ఆన్‌లైన్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో చాలామంది పలుమార్లు ప్రయత్నించినా అవసరమైన సర్టిఫికెట్లు పొందలేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "నామినేషన్ చివరి రోజు అయినా కనీసం సాంకేతిక సమస్యలు లేకుండా పత్రాలు ఇవ్వాలి. ఇలా సర్వర్లు డౌన్ కావడంతో మాకు సమస్యలు పెరిగాయి" అని అభ్యర్థులు వాపోయారు. గడువు సమయం దగ్గరపడుతున్న కొద్దీ టెన్షన్ మరింత పెరిగిందని వారు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చాలా మంది అభ్యర్థులు ఒకే స్వరంతో నామినేషన్ల గడువు కనీసం ఒకరోజు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా నామినేషన్ ప్రక్రియకు ఆటంకం కలగకూడదని, అందరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, సమస్యల పరిష్కారానికి మీసేవ టెక్నికల్ టీమ్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. చివరి గంటల్లో అభ్యర్థుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకోవాలని సీఐ వినోద్



ఇందల్వాయి, నవంబర్ 28,( ప్రజా జ్యోతి న్యూస్): మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఇందల్వాయి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో ముఖ్య అతిథిగా సిఐ వినోద్ కుమార్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాల్సిందిగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వకుండా గ్రామాల్లో ఎన్నికలు జరగాలని ఎలక్షన్ కోడ్ ఉన్నంతవరకు చట్టాలు వ్యతిరేక కార్యక్రమాలు చేసిన వారిపై ఎలక్షన్ రూల్స్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ప్రజలకు సూచించారు. ఎవరైనా ఎన్నికల సందర్భంగా ర్యాలీలు నిర్వహించాలని అనుకుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారి, పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్టపరమైన చర్యలకు కారణమవుతుందని ప్రతి రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు మీరు ఆకులు నియమాలను పాటించి ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అంతేకాకుండా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల గురించి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారణకు తగుజాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి చట్టపరమైన కఠిన శిక్షలు ఉంటాయని ఈవ్ టీజింగ్ డ్రగ్స్ విషయంలో కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్, విడిసి అధ్యక్షులు ఖాజాపురం మహేందర్, గ్రామ యువకులు, పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



బోధన్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎడపల్లి గ్రామానికి చెందిన శంకర్ నాయుడు సర్పంచ్ పదవికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శంకర్ నాయుడు తన కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు, అనుచరులతో కలిసి కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ సర్పంచ్‌గా ప్రజలు తనను ఎన్నిక చేసిన విషయం గుర్తుచేశారు. అప్పట్లో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రజల ముందున్నాయని, మధ్యలో బాధ్యతలు నిర్వహించిన కొందరు సర్పంచ్‌లు మాత్రం అభివృద్ధిలో విఫలమయ్యారని పేర్కొన్నారు. ఈసారి కూడా గ్రామ ప్రజలు తనకు అధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరిగి సర్పంచ్‌గా అవకాశం దక్కితే గ్రామాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తానన్నారు. తనను అభ్యర్థిగా బలపరచిన గ్రామస్థులు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద పోచమ్మ ఆలయంలో అన్నదానం



బోధన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : బోధన్ పట్టణంలోని 16వ వార్డులో పునర్నిర్మించిన పెద్ద పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమ నిర్వహణలో మహాలక్ష్మీ ట్రస్ట్ సభ్యులు కీలకంగా వ్యవహరించారు. స్థానికుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## పంచాయతీ ఎన్నికల హీట్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్
# అక్రమాలకు రెడ్ అలర్ట్!

నిజామాబాద్ రూరల్: నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ రూరల్ ప్రాంతం శుక్రవారం ఉదయం నుంచే టెన్షన్‌తో నిండిపోయింది. డిటి గంగాధర్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం కఠినంగా వాహన తనిఖీలు చేపట్టింది. సిరికొండ, ధర్పల్లి ఇందల్వాయి, రూట్లలో కదిలే ప్రతి వాహనం ఆపి పక్కా చెకింగ్‌... నిర్వహిస్తున్నారు. అనుమానాస్పదంగా ఉన్న లారీలు, బైకులు, కార్లు, ఆటోలు—ఎవరూ తప్పించుకోలేని విధంగా స్క్వాడ్ టీమ్ కచ్చితంగా నిలిచి తనిఖీలు చేసింది.ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే క్షమాభిక్ష ఉండదని అధికారులు స్పష్టం చేశారు.ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బులు, మద్యం, బహుమతులు తరలించే ప్రయత్నం చేస్తే సూటిగా కేసు... వాహనం సీజ్... అరెస్ట్ వరకు వెళ్తాం అంటూ గంగాధర్ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల్లో నమ్మకం పెంచడానికి పోలీసులు ఫీల్డ్‌లో యాక్షన్ మోడ్‌లో పనిచేయడం కనిపించింది.ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి పోలీస్ వ్యవస్థ ఫుల్ ఫోర్స్ తో సిద్ధమై ఉంది.

# నామినేషన్లకు నేడే తుది గడువు
## కులధృవీకరణ పత్రాల కోసం తంటాలు

**: మీసేవ సర్వర్లు డౌన్**

బోధన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సమర్పణకు నేడే తుది గడువు కావడంతో మొదటివిడత ఎన్నికల అభ్యర్థుల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా కులధృవీకరణ పత్రాలను పొందడానికి అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే అభ్యర్థులు, వారి ప్రతినిధులు మీసేవ కేంద్రాల వద్ద క్యూలు కడుతూ కనిపించారు. అయితే సర్వర్లు మోరాయించడంతో పత్రాల జారీ గణనీయంగా ఆలస్యమవుతోంది. ఆన్‌లైన్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో చాలామంది పలుమార్లు ప్రయత్నించినా అవసరమైన సర్టిఫికెట్లు పొందలేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "నామినేషన్ చివరి రోజు అయినా కనీసం సాంకేతిక సమస్యలు లేకుండా పత్రాలు ఇవ్వాలి. ఇలా సర్వర్లు డౌన్ కావడంతో మాకు సమస్యలు పెరిగాయి" అని అభ్యర్థులు వాపోయారు. గడువు సమయం దగ్గరపడుతున్న కొద్దీ టెన్షన్ మరింత పెరిగిందని వారు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చాలా మంది అభ్యర్థులు ఒకే స్వరంతో నామినేషన్ల గడువు కనీసం ఒకరోజు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా నామినేషన్ ప్రక్రియకు ఆటంకం కలగకూడదని, అందరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, సమస్యల పరిష్కారానికి మీసేవ టెక్నికల్ టీమ్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. చివరి గంటల్లో అభ్యర్థుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



బాన్సువాడ, ఆర్ సి నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వృద్ధి బాటలో శుభసూచనలు కనిపిస్తున్నాయి. బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి కీలకమైన సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరి శక్తివంతమైన సందేశాన్నిచ్చారు. బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామానికి చెందిన నాయకులు — జోగు నర్సింలు, పందుల సుధాకర్, గుడికొండ సాయిలు, కొండు పండరి, తుకారాం, కమ్మరి బాబు, దుర్గయ్య, హన్మండ్లు, కొండ్ర రాములు, పోతురాజు రాజు, నిరుడి రాజు, లస్మాపురం దశరథ్‌లు — బాన్సువాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ డీసీసీబీ చైర్మన్, రాష్ట్ర నాయకులు శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా ధరించి పార్టీకి లోకి అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి కొత్తగా చేరిన నాయకులను ఆహ్వానిస్తూ పార్టీ తరపున హార్దిక స్వాగతం పలికారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమను ఆకర్షించిందని, ప్రజలకు చేరువగా ఉంటూ సేవ చేయాలనే లక్ష్యంతోనే పార్టీ మార్పు చేసినట్టు కొత్తగా చేరిన నాయకులు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కట్టుబడి పనిచేస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ కళాజాత



కామారెడ్డి రూరల్, నవంబర్ 28, ప్రజాజ్యోతి : కామారెడ్డి మండలం, చిన్న మల్లారెడ్డి: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోలీసులు కళాబృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం సందడి రేపింది. విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల రూపంలో పోలీస్ శాఖ దేవునిపల్లిపల్లి ఎస్ఐ రంజిత్ మాట్లాడుతూ 18 సంవత్సరాలకు యువకులు బైకు నడపద్దని చెప్పారు చేపట్టిన ఈ ప్రయత్నాన్ని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.కళాబృందం సభ్యులు రామంచ తిరుపతి యు శేష రావు పి సి ఎస్ సాయిలు శేఖర్ ప్రభాకర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, బాలల భద్రత, సైబర్ సెక్యూరిటీపై పాటలు, నాటికలు, వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు చక్కగా అర్థమయ్యే విధంగా సందేశాలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "పోలీస్ కళాబృందం మా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం రేకెత్తించింది. పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు" అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారూ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

*** నామాల శంకర్ అభ్యర్థి**



రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ రెండవ రోజు శుక్రవారం రామారెడ్డి యువకుడు నామాల శంకర్ నామినేషన్ సెట్ వేయడం జరిగింది. తను మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా ఒకసారి అవకాశాలు ఇవ్వండి నన్ను గెలిపించండి అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాను రాజకీయంగా, ఆర్థికంగా, సమాజ సేవకు, ముందుండే వ్యక్తిగా సేవ చేయడానికి ఈ యొక్క అవకాశాన్ని నిస్వార్థంగా రామారెడ్డి గ్రామ ప్రజలకు అక్కలకు అన్నలకు తమ్ముళ్లకు చెల్లెళ్లకు ముఖ్యంగా యువతకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి రామారెడ్డి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఒక్కసారి ఆలోచించండి ఒక్క సారి అవకాశం ఆదరించండి. అభివృద్ధి చేసి చూపెడతా ఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరారు. ఆశయంతో ఉన్నవాడికి అధికారమిస్తే అభివృద్ధి చూపెడతను అని భారీ ఎత్తున జన సందోహంతో కాలభైరవ స్వామి నుండి భారీ ఎత్తున అభిమానులు, ప్రజలు, మిత్రులు, కలిసికట్టుగా మొదటి సెట్ నామినేషన్ వేయడం జరిగింది.



## రాష్ట్రస్థాయి పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థులు

గాంధారి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. అన్వేషణ రాష్ట్ర స్థాయి అండర్-17 విభాగంలో రగ్బీ పోటీలకు వీరు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్-కామారెడ్డి జిల్లా రగ్బీ పోటీల్లో మెరుగైన ప్రదర్శన చేసి ప్రతిభ చాటిన ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారావు అభినందించారు.వీరు నవంబర్ 29 నుంచి 30 వరకు మహబూబాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొననున్నారు.



## చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

ఎల్లారెడ్డి, నవంబర్ 28(ప్రజా జ్యోతి ) : విద్యార్థులు చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠ శాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రతిరోజు స్నానం చేయాలని, శుభ్రమైన, ఎండలో ఆరేసిన దుస్తులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజన వంటలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి, హెచ్ ఈ ఓ జనార్ధన్ రెడ్డి, ఏఎన్ఎం ఇందిరా, సంయుక్త, ఆశవర్కర్ లావణ్య, ఉపాధ్యాయులు మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఖాజా, దత్తాత్రేయ, శివ ప్రసాద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చరి మైసమ్మ ఆలయంలో మహా అన్నదానం

* **16 మేకల మొక్కు చెల్లించిన మాజీ జెడ్పీటిసి ద్రోణవల్లి సతీష్**

బాన్సువాడ ఆర్ సి నవంబర్28 (ప్రజా జ్యోతి) : నసురుల్లాబాద్ మండల పరిధి లోని కొచ్చరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీటిసి ద్రోణవల్లి సతీష్ ప్రత్యేకంగా పాల్గొని, అమ్మవారికి 16 మేకలతో మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బీర్కూర్ ఉమ్మడి మండలంతో పాటు మొత్తం బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు ఐశ్వర్యం, ఆనందం, పాడిపంటల పండుగ నెలవాలని అమ్మ మైసమ్మ దయ ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి, రైతులు ఎల్లప్పుడూ పంటలతో నిండిపోవాలని



తను మనసారా ప్రార్థించినట్టు చెప్పారు. ఈ మహా అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, బీర్కూర్, నసల్లాబాద్, బైరాపూర్, భరింగి ఏడిగి ,బాన్సువాడ, వర్ని, పోతంగల్, కోటగిరి, మోస్రా, చందూర్, సహా పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు, అభిమానులు, కార్యకర్తలు చేరుకున్నారు. సుమారు 3000 మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం ద్వారా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. కొచ్చరి మైసమ్మ ఆలయ ప్రాంగణం మొత్తం భక్తుల హోరెత్తుదలతో సందడిగా మారింది.

## ఆకస్మిక తనిఖీ: ఎస్ పి రాజేష్ చంద్ర

* **ఎన్నికల శాంతి భద్రతల కోసం కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణ**
* **తొలి విడత నామినేషన్ల సందర్భంగా ఎస్పీ పర్యవేక్షణ**
* **ఎన్నికల్లో చట్టవిరుద్ధమైన చర్యలు చేపడితే కఠిన చర్యలు**

భిక్కనూరు, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : సర్పంచి ఎన్నికల తొలి విడత నామినేషన్ల సందర్భంగా భిక్కనూరు మండల కేంద్రంలోని జంగంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియ శాంతియుతంగా, చట్టబద్ధంగా, ప్రశాంతంగా కొనసాగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనల కు తావు ఉండకూడదని సూచించాడు.

### ఎస్పీ మాట్లాడుతూ

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి బృందాల ద్వారా సమగ్రతనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.



ప్రజల శాంతిభద్రతల కోసం కట్టుదిట్టమైన పోలీస్ పర్యవేక్షణను ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా 25 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఐదు స్టాటిక్ సర్వే లైన్స్ టీం,రెండు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ,మూడు అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి చట్టాన్ని ఉల్లంఘించినా, చట్టాన్ని చేతిలోకి తీసుకున్న ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించాడు.

### అభ్యర్థులకు హెచ్చరిక

నామినేషన్ వేసిన అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఎన్నికల ప్రక్రియలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అభ్యర్థులు మరియు కార్యకర్తలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## నేడు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డిలో బీజేపీ సన్నాహక సమావేశం


గాంధారి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు అప్రమత్తం కావాలని మండల అధ్యక్షుడు మధుసుధన్ తెలిపారు. మండలంలోని సర్పంచ్ ఎన్నికల నామినేషన్లు ఆదివారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నాలుగు మండలాల బీజేపీ శ్రేణుల కోసం సన్నాహక సమావేశాన్ని ఎల్లారెడ్డిలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఈ



సమావేశానికి అన్ని మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, సర్పంచ్ పదవికి పోటీ చేయనున్న అభ్యర్థులు మరియు ఆశావాహులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.సమావేశం నేడు ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డి బీజేపీ పార్టీ కార్యాలయంలో జరుగనున్నట్లు మధుసుధన్ వెల్లడించారు.



## వరి కొనుగోలు కేంద్రాలు, ఎరువుల దుకాణాలపై తనిఖీలు



గాంధారి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారి రాజా లింగం తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం, రైతులకు అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించినట్టు మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు.తరువాత మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాలు, యూరియా నిల్వల పరిస్థితిని కూడా పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా మోతాదులో అందుబాటులో ఉన్నాయా, నిల్వల నమోదు సక్రమంగా ఉందా అనే అంశాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.అవసరానికి మించి నిల్వలు ఉంచడం, అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో సహించబోవని హెచ్చరించిన రాజలింగం, రైతులపై ఎలాంటి దోపిడీ జరగకుండా చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు. మండలంలో కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా, ఎరువుల సరఫరా వ్యవస్థ సజావుగా నడిచేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.



## జీవశాస్త్ర కాంప్లెక్స్ సమావేశం

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) ఛ నిజాంసాగర్ బాలికల ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని తిరుపతిరెడ్డి ఎంఈఓ సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ, సులభతరమైన బోధన చేయాలనీ,విద్యార్థుల పురోగతిని పరీక్షించే పరీక్ష పత్రాలు తప్పక తయారు చేయాలని సూచించారు. జీవశాస్త్ర అనే అంశాన్ని ప్రయోగాత్మకమైన పద్ధతులలో బోధించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,మహేష్, గంగాధర్,ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, బయోసైన్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి



ఎల్లారెడ్డి, నవంబర్ 28(ప్రజా జ్యోతి) : విద్యార్థినులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్ సభ్యులు శ్రీశైలం, సుప్రజా లు తెలిపారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవిలింగాల్ లో విద్యార్థినిలతో షీ టీమ్ సభ్యులు శ్రీశైలం సుప్రజా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న పలు అంశాల పైన అవగాహన పెంచుకోవాలని అమె సూచించారు. సామాజిక రుగ్మతులైన అంటరానితనం, బాల్యవివాహాలు తదితర అంశాల పై కూడా అవగాహన కలిగి ఉండాలని వినయంతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఆ దిశగా విద్యార్థులు చదువుపై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా వేదింపులకు గురి అయినా, ఈవ్ టీజింగ్ చేసినా, ర్యాగింగ్ చేసిన అత్యవసర సమయంలో షీ టీమ్ నెంబర్ 87126 86094 సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసు శ్రీశైలం, సుప్రజా,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తులో చిత్తవుతున్న యువత

- **మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన**
- **- గంజాయి డ్రగ్స్ మద్యపానం పై కఠినమైన చట్టాలు రావాలి**



భిక్కనూరు, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ స్వామి హాజరై,యువతను ఉద్దేశించి మాట్లాడుతూ...దేశ భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన యువత మద్యం మత్తులో చిత్తయి, మాదకద్రవ్యాల వలలో పడి జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారని బాధపడ్డారు. మద్యపానం, గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు నేటి యువతకు ఫ్యాషన్ గా మొదలై, వ్యసనంగా మారి నైతిక విలువలను కోల్పోయి వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా, కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యా ముక్త అనే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మాదకద్రవ్యాల్ని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలో కదిలి రావాలని,కామారెడ్డి జిల్లాని మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చే సంకల్పంతో యువత కీలకంగా వ్యవహరించి, బాధ్యతాయుతంగా వ్యవహరించి ఒత్తిళ్ల వల్ల సినిమాల ప్రభావంతో మత్తుకు అలవాటు పడి జీవితాన్ని పాడు చేసుకోవడం సరికాదని అన్నాడు. యుక్త వయసు వచ్చిన యువతి, యువకులను తల్లిదండ్రులు ఒక కంట కనిపెడుతూ ఉండాలని, పాఠశాల మరియు కళాశాలల యాజమాన్యం కూడా చదువుతోపాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల, యోగ, ధ్యానం పట్ల దృష్టిసారించి విద్యార్థులను చదువుతోపాటు మానసికంగా కూడా దృఢపరిచే విధంగా కళాశాలలు పనిచేయాలని తెలిపారు. మత్తుకు అలవాటైన యువతి,యువకులను కామారెడ్డి పట్టణంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల పరీక్ష పర్యవేక్షణలో ఉచిత వైద్యం మరియు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యా ముక్తా సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఔట్రిచ్ చరణ్, బాలాజీ శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

- **రావుల వినోద ప్రభాకర్**



మాచారెడ్డి నవంబర్ 28. (ప్రజాజ్యోతి) : మాచారెడ్డి మండల గజ్య నాయక్ తాండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రావుల వినోద ప్రభాకర్ రెండవ రోజు శుక్రవారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ... ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు, ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాను అని, మహిళా అన్ని రంగాల్లో ముందుండి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండే మహిళగా సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గజ్యా నాయక్ తండ గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేసింది. స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను విజ్ఞప్తి చేసింది. అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదిస్తారని కోరింది.

# అభిమాన నాయకులకు ఘన స్వాగతం పలికిన జుక్కల్ కాంగ్రెస్ శ్రేణులు

జుక్కల్ ఆర్సి, నవంబర్ 28, ప్రజా జ్యోతి : కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తర్వాత ఏలే మల్లికార్జున్ , జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మొదటిసారి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి నర్సింగ్ రావు పల్లి సర్కిల్ దగ్గర ఘన స్వాగతం పలికారు. నర్సింగ్ రావు పల్లి సర్కిల్ నుండి పిట్లం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తల జేజేలు,అభిమానుల కేరింతలు, టపాసుల మోతలు, డీజే పాటలు, డప్పు చప్పుళ్ల నడుమ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ ర్యాలీతో బయలుదేరి మార్గమధ్యలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు.. సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా.. వేదిక మీద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ. తన మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. డీసీసీ నియామక ప్రక్రియ మొదలయిన నాటి నుండి తనకు మద్దతు ఇచ్చి అండగా నిలిచి సంపూర్ణ సహకారం అందించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఇది ఒక సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం అని అన్నారు. అధిష్టానం తన మీద విశ్వాసం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు అందరి సలహాలు, సూచనలు పాటిస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.. అనంతరం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షులుగా ఏలే మల్లికార్జున్ నియమించబడటం జుక్కల్ నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు..మాన్య కార్యకర్త జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు, గౌరవం లభిస్తుందని చెప్పడానికి మల్లికార్జున్ నియామకమే గొప్ప ఉదాహరణ అని చెప్పారు.. మల్లికార్జున్ నిబద్ధత కలిగిన నాయకుడు అని,ఆయన సారథ్యంలో కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.. జుక్కల్ నియోజకవర్గానికి ఇంతటి ప్రాధాన్యత ఇచ్చినందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇద్దామని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తానని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని కోరారు.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ ఇంటికి చేరవేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని చెప్పారు.. ఈ సన్మాన సభకు నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



## కుభ్యానాయక్ తండా సర్పంచ్ ఏకగ్రీవం

జుక్కల్ ఆర్సి, నవంబర్ 28, ప్రజా జ్యోతి : రాష్ట్ర ఎన్నికల కమిషన్ పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో.. జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండలంలోని కుభ్యానాయక్ తండాలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది.. సర్పంచ్ గా బీసీ మహిళ గాయత్రి గోవింద్ తండా ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పిట్లం మండలంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సన్మాన సభ కార్యక్రమానికి విచ్చేసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఏకగ్రీవంగా ఎన్నికయిన సర్పంచ్ గాయత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.. కుభ్యానాయక్ తండా ప్రజలు సర్పంచ్ ను ఏకగ్రీవం చేస్తూ తీర్మానం చేయడం పట్ల ఎమ్మెల్యే గారు సంతోషం వ్యక్తం చేశారు.



## కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు

రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దక్షిణ కాశీగా పిలవబడుతున్న పుణ్యక్షేత్రం, స్వామివారికి శుక్రవారం సందర్భంగా మార్గశిర శుక్ల అష్టమి సందర్భంగా భక్తులు పూలమాలలతో, గుమ్మడికాయలతో ద్వీప జ్యోతులను వెలిగించి ముక్కులు చెల్లించుకున్నారు. తదుపరి ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, శ్యామ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల హక్కులకే జాగృతి జనం బాట

* **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు రైల్ రోకో**
* **బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్**
* **ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : కామరెడ్డి పట్టణంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కార్యకర్తలతో పాటు కలిసి రైలు రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కల్లబొల్లి హామీలను నెరవేర్చకుండానే కేవలం 17 %రిజర్వేషన్లను ఇచ్చి



పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం దారుణమనీ విమర్శించింది. బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్ మరియు బీజేపీ కుట్రలు చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైల్వే ట్రాక్ పై కూర్చుని నినాదాలు చేస్తున్న కవితను అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది కలిసి అక్కడ ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండడం కోసం ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

# మండల విద్యాధికారికి సన్మానం



నాగిరెడ్డిపేట్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండల ఇంచార్జీ విద్యాధికారిగా తాండూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డిని నియమించడంతో శుక్రవారం పిఆర్ టియు తెలంగాణ,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మండల శాఖల తరపున శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ మండల విద్యాధికారితో సిసిఈ,ఎఫ్ఆర్ఎస్, హరిత విద్యాలయం,మధ్యాహ్న భోజనం,ఎకో క్లబ్స్, బాలికల సంరక్షణ, యు డైస్ ప్లస్ మొదలైన విషయాలలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని విద్యాధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రాము పటేల్, ప్రధాన కార్యదర్శి సభాత్ కృష్ణ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వస్త్రాల రాజశేఖర్, మండల అధ్యక్షుడు రామచంద్రం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల విరాళం

నాగిరెడ్డిపేట్ (ఎల్లారెడ్డి), నవంబర్28 (ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని అడవిలింగాల తండా గ్రామనికి చెందిన దానవత్ చందర్ నాయక్ గ్రామంలోని సేవాలాల్ జగదాంబ ఆలయ నిర్మాణానికి రూ.50వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామస్థులకు నగదును అందజేశారు. చందర్ నాయక్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందించిన చందర్ నాయక్ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## మసాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవ తీర్మానం

నాగిరెడ్డిపేట్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని మసాన్ పల్లి గ్రామా సర్పంచ్ ఏకగ్రీవంకు గ్రామస్థులు తీర్మానించారు శుక్రవారం గ్రామంలో గ్రామస్థులు సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో సుమారుగా 750 మంది జనాభా 8 వార్డులు ఉన్నాయి.అయితే, ఈ గ్రామంను అభివృద్ధి దోహదపడుతనని అదే గ్రామానికి చెందిన సునంధ ముందుకు రావడంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకు అతీతంగా సునంధను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.ఆదివారం నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభవ్వడంతో గ్రామం నుండి ఎంపికైన అభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు.అయితే ఎంపిక చేసిన అభ్యర్థులు కాకుండా వేరే అభ్యర్థులు నామినేషన్ వేయకుండా ఉంటే గ్రామా పంచాయితీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారంగా ఎన్నికల అధికారి ప్రకటిస్తారు.

## నామినేషన్ల స్వీకరణకు 8 కేంద్రాలను ఏర్పాటు చేసాం

*** ఎంపీడీఓ లలితా కుమారి**

నాగిరెడ్డిపేట్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో గ్రామపంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కోసం 8 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ లలితా కుమారి తెలిపారు.27 గ్రామపంచాయితీలు,232 వార్డు సభ్యులకు గాను రేపటి నుంచి నామినేషన్ స్వీకరిస్తామని ఆమె తెలిపారు.మండలంలో 232 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి నలుగురు నోడల్ అధికాలు నియమించారని ఆమె



తెలిపారు.ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద ఇద్దరు పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించారని రేపటి నుంచి మంగళవారం సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఆమె తెలిపారు.నామినేషన్ అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపుతామని ,నామినేషన్ వేసే అభ్యర్థులు నామినేషన్ పాత్రలలో అనుబంధాలతో పాటు,కుల దృవీకరణ,ఆస్తుల వివరాలు,ఎలాంటి కేసులు,క్రిమినల్ కేసులు లేనట్టుగా నోటరీని సమర్పించాలని,నోడ్యూ సర్టిఫికెట్,బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో పాటు వాటిపై గెజిటెడ్ అధికారి సంతకం చేసి ఉండాలని,అదేవిధంగా ఇద్దరి వ్యక్తులను ప్రతిపాదించాలని ఆమె సూచించారు.



## బడి బాట నుండి గ్రామపంచాయతీ వైపు

దోమకొండ నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : రిటైర్డ్ స్కూల్ టీచర్ అయినా మర్రి శేఖర్ దోమకొండ సర్పంచ్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. విద్యారంగంలో సేవలందించిన టీచర్ గా కాకుండా సర్పంచ్ గా ఊరికి మంచి సేవలు అందించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ విద్యార్థులకు గ్రామ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందిస్తానని మరింత సేవ చేస్తానని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు.